


# అయినా ఇల్లు నాదే

-వరీనియా

సర్వ శక్తుల్నీ చేతుల్లోకి కూడగట్టి రాతితో కొట్టిందేమో! ఒకే ఒక దెబ్బకు గొళ్ళేనికి వేసిన తాళం వూడింది. రాయి విసిరేసి తలుపులు విసురుగా తీసి సూట్‌కేసుతో లోనికి నడిచింది.

"ఆమెతోపాటు ఇంట్లోకి నడవడమా? బయటినుంచి సమాచార సేకరణ చేయడమా?" సందిగ్ధంగా నిల్చున్నారు పత్రికా విలేకరులు ముగ్గురు. ఆ వీధి ఆడవాళ్ళు ముగ్గురు, నలుగురు అటువైపు ఏదో పనుండి వచ్చినట్టుగా వచ్చి తాళం విరగ్గొట్టిన తీరు చూసి బుగ్గలు నొక్కుకుంటూ వారివారి పంజరాలకు చేరిపోయారు. అప్పటికి ఉదయం పదిగంటల వేళ.

"ఏవండీ! మేం విలేకర్లం!" ద్వారం ముందర నిల్చునే ఆమెతో చెప్పారు.

ఆమె ఆ ఇంటి ముందు గదిలో యుద్ధభూమిలో కాసేపు దొరికిన విరామంలో కూర్చున్న యోధురాలిలా వుంది. ఆమె అణువణువూ ఆయుధ సన్నద్ధమైనది. అన్నివేళలా యుద్ధ సన్నద్ధమొక్కటే తనకు మిగిలిన దారి అనుకున్నదామె!

"ఏవండీ మేము"...ఆమెకు విన్పించేలా స్వరం పెంచారు విలేకరులు.

"ఏవడుక్కోడానికొచ్చారు?"

ఆమె ప్రశ్నకు విలేకర్ల కలాలూ, కాగితాలూ దడదడలాడాయి.

ఒక విలేకరి తేరుకొని మొహానికి నవ్వు పులు

ముకుని–

'మీ పేరు తెలుసుకోవచ్చా?" అనడిగేడు.

"వార్డెన్ గారి భార్య" క్షణం కిందటి కరకుదనం తగ్గించింది గొంతులో.

"అది గాదు మేడం! పేరుంటుంది గదా!" నసిగేడు ఒక విలేకరి.

"ఇంతవరకూ మీకెవరికీ నాపేరు అవసరం లేక పోయింది. 'వార్డెన్‌గారి మిసెస్! అని గదా పిల్చేవారు! మీరే కాదు, ఇరుగూ,పొరుగూ, చివరికి పనిమనిషి కూడా 'వార్డెనమ్మగోరూ!' అనేది" చెప్పిందామె.

'నిజమే! మీరే ఒప్పకోవడం లేదుగదా!"

"బయటే నిల్చున్నారు, లోపలికి రండి" సరళమైన గొంతుతో ఆహ్వానించిందామె.

"మేము సాధ్యమైన మేరకు మీకు ఉపకారమే చేస్తాం!" ఇంట్లోకి నడుస్తూ చెప్పారు విలేకరులు.

"అది మీ విజ్ఞతను బట్టి వుంటుంది" బదులిచ్చిందామె.

ముగ్గురూ కుర్చీల్లో కూర్చున్నాక ఓ విలేకరికి అప్పుడు గుర్తొచ్చింది ఆమె పేరడిగామని.

శాంతికి లోలోపల తను పుట్టీ, బుద్ధెరిగిన నాటి నుంచీ అనుభవంలోకి వచ్చిన ఆనంద, విషాద సందర్భాలేవేవో కలియదిరుగుతున్నాయి. ఏ ఆనందమెందుకు కలిగిందో, ఏ విషాదమెందుకు అలముకుందో, అప్పుడూ, ఇప్పుడూ ఆమెకర్థం కావట్లేదు. అంతా ఒక అజ్ఞాన ప్రయాణంగా అనిపిస్తోందామెకు.

"నేను మరొకరి మీద ఆధారపడినప్పుడు, న్యాయంకోసం అందర్నీ ప్రాధేయపడినపుడు నన్నందరూ ఆదరించేరు. సానుభూతి చూపించేరు. ఇవుడు నాకుగా నేనే పరిష్కారాన్ని ఎంచుకున్నప్పుడు ఎందుకామోదించడంలేదు?" శాంతి మొత్తం తన సమస్యలోని మౌలిక కీలకాన్ని చెప్పి ప్రశ్నించింది.

"ఘర్షణ వల్ల ఫలితం వుండదు కదా?" విలేకరి జవాబు.

"అజ్ఞానం ఘర్షించదు. జ్ఞానం మాత్రమే ఘర్షణను బోధిస్తుంది" ఆమె జవాబు విని ఆశ్చర్యపోయారు విలేకరులు.

"మీరేం కోరుకుంటున్నారు?" ప్రశ్నించేరు.

"ఇవుడున్న ఈ సమాజం మొహంమీద రాతితో కొట్టాలని.."

విలేకర్లు ఆ జవాబుకి అదిరిపడ్డారు.

శాంతి ఏమీ గమనించడం లేదు. గత, వర్తమా–నాల, జ్ఞాపకాల కలబోతతో అకస్మాత్తుగా ఏదో అనిపించి–

"ఎందుకో విచికిత్స ఎన్నడూ రాలేదు! పుట్టుక నుంచీ గిట్టుక దాకా ఎవరివో బోధనల, ఆజ్ఞల, విజ్ఞాపనల మేరకే ఎందుకు నడవాలి? ఈ పరాధీన యాత్రలో ఎంతో దూరం నడిచేశాను. ఛత్! తొలినాళ్ళలోనే ఒక రాయి విసిరెయ్యాల్సింది.." మనసులో అనుకున్నాననుకుంది. బయటికే విన్పించాయి.

విలేకర్లు భయం భయంగా కదిలేరు కుర్చీల్లో.

"మేరేమయినా చెప్పదలిస్తే వ్రాసుకుంటాం. సాధ్యమైనంత వరకూ మీకు సహకరిస్తాం..' గుండెల్ని కుదుటపర్చుకు పలికేరు విలేకర్లు.

"ఇసిత్రాల ఈగ ఇల్లలికితే బాపన బల్లి తుల్లి,తుల్లిపడ్డాదట! ఏటీయమ్మ నేరం, గోరం జేస్సింది? తన ఇంటిల తనుంటానంతంది. తన దారిల తను బతుకుతానంటంది. తప్పేటి? పెద్దోళ్ళ తీరువుకి ఇరుద్దమట! తీరుపిచ్చిన పెద్దలందరూ మొగోళ్ళే. ముండ్రాల మొగోళ్ళు" శాంతి రావటాన్ని గమనించిన చిట్టెమ్మ విలేకర్లను చూసి చెప్పింది. శాంతి సంతోషంగా చూడసాగిందామెను.

"ఈ ఇల్లు వార్డెను గారిది. తాళం పగలగొట్టి ప్రవేశించేరు మీరు. దీన్ని తప్పని చర్చించదలచలేదు మేము. కానీ గృహప్రవేశాన్ని వార్డెన్ గారి జీవితంలోకి మళ్ళీ మీ ప్రవేశంగా భావించవచ్చా?" సంచలన వార్త రాయదల్చి అడిగాడో విలేకరి.

శాంతికి ఆ ప్రశ్న ఎప్పటిదోలా తోచింది.

మనసు లోలోపలి పొరల్లో కప్పేసిన ఎప్పటి జ్ఞాపకాన్నో కెలికిందా ప్రశ్న.

*** *** ***

"ఒకరి మనసులోకి ప్రవేశించగలమేమో గానీ జీవితంలోకి ప్రవేశించడం మన చేతుల్లో లేదు."

విశాఖ ఆర్.కె.బీచ్ ఇసుకలో వ్రేలితో ఏవేవో పిచ్చి గీతలు గీస్తూ మర్మంగా బదులిచ్చింది శాంతి.

జనార్దన్–శాంతి జవాబుని విశ్లేషించుకుంటున్నాడు.

జనార్దన్, శాంతీ స్కూల్‌మేట్స్. జనార్దన్ నాన్నగారు ఫారెస్ట్ రేంజర్‌గా బదిలీమీద శాంతీ వాళ్ళ ఊరొచ్చేరు. ఏజెన్సీకి ఆనుకొనున్న మైదాన గ్రామం శాంతి వూరు. అక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలో హైస్కూల్. జనార్దన్, శాంతీ కలసి సైకిల్‌మీద స్కూల్‌కి వెళ్ళి వచ్చేవారు. శాంతి కంటే రెండేళ్ళు ముందే ఎమ్మెస్సీ పాసై కాలేజీకి వెళ్ళిపోయినప్పుడు జనార్దన్ తన సైకిల్‌ని శాంతికిచ్చేశాడు. రెండేళ్ళ తరువాత మళ్ళీ ఇద్దరూ కాలేజీలో కలుసుకున్నారు.

లభ్యమైన వాటిలోనే ఆనందాన్ని పొందే బాల్యదశ దాటిపోయి అందాల నందనవనాలేవో ఊహించుకునే యవ్వన దశలోకొచ్చింది శాంతి. కొత్తగా సౌందర్యాన్ని గమనించటం అలవాటు కాసాగింది. తనూ సౌందర్యంగా అలంకరించుకోసాగింది. తన తల్లినీ, చెల్లెలినీ మాత్రమే తన ప్రపంచమనుకునే శాంతికి ఆప్రపంచంలోకి జనార్దన్ వచ్చి చేరేడు.

డిగ్రీ పూర్తయి శాంతి పి.జి.కోర్సుకు ఆంధ్ర యూనివర్శిటీలో చేరగా, అకస్మాత్తుగా తండ్రి దుర్మరణంతో వారసత్వ హక్కుతో ఉద్యోగంలోకి వెళ్ళాడు జనార్దన్.

విసురుగా ఒక కెరటం శాంతి–జనార్దన్‌ల ముందరకొచ్చి, పలుకరించి వెనక్కి మరలింది. .శాంతి అంతరంగంలో.. సంఘర్షణా కెరటాల హోరు...

జనార్దన్ మనసులోకి ప్రవేశించగలిగినా అతని జీవితంలోకి ప్రవేశించలేకపోయింది శాంతి! ఆలోచనల్లోంచి తేరుకుని– "స్త్రీ, పురుషులు ఒకరి జీవితాల్లోకి మరొకరు ప్రవేశించడం, నిష్క్రమించడం ఏ ప్రాతిపదిక మీద జరుగుతున్నాయి?" ప్రశ్నించింది శాంతి.

"మీరు తాత్విక సమాధానాన్ని కోరుతున్నారా? లేక లౌకిక సమాధానాన్నా" అనడిగేడు ఓ విలేకరి. శాంతి ఆశ్చర్యంగా అతణ్ణే చూస్తూ–

"రెండింటినీ..." అంది చిరునవ్వుతో.

"రెండు హృదయాల ప్రేమార్పిత స్పందన ప్రాతిపదిక తాత్విక సమాధానం. తరతరాల కుటుంబ వ్యవస్థ కట్టుబాట్ల ప్రాతిపదిక లౌకిక సమాధానం".

విలేకరి జవాబు, శాంతిని మళ్ళీ గతంలోకి లాక్కెళ్ళింది.

*** *** ***

"మనసుకీ, పెద్దల కట్టుబాట్లకీ మధ్య పోటీ వస్తే దేనికి కట్టుబడతావ్?" ఇసుకలో గీతలు గీస్తూనే జనార్దన్‌ని ప్రశ్నించింది శాంతి.

"మనసుకే" స్పష్టంగా జవాబు చెప్పి శాంతికి దగ్గ

### అర్థం కాని సత్య

రామ్ గోపాల్ వర్మ తీసిన 'సత్య' ఇండియాలో బాగానే దుమారం రేపింది. అండర్ వరల్డ్‌ని కళ్ళకు కట్టినట్టు తీశాడని అందరూ మెచ్చుకుంటుంటే ఓవర్‌సీస్ రైట్స్ కొన్నవాళ్ళు మాత్రం నెత్తిన చెంగేసుకున్నారు. ఎందుకంటే విదేశాల్లో ఇంతకు ముందు చూడని కొత్త ఫేసుల్ని వాళ్ళకి సంబంధించని స్టోరీని చూడడానికి ఎవరూ ముందుకు రావడంలేదట!



రగా కూచున్న చోటు నుంచి జరిగేడు జనార్దన్.

"మగాళ్ళకున్న స్వేచ్ఛ అది" జనార్దన్‌కి దూరంగా జరుగుతూ శాంతి.

"అయితే మీ అమ్మగారినడుగుతాను".

"ఒద్దు. మా అమ్మ ఏ విషయాన్నయినా వ్యతిరేకిస్తే మాటల్లో చెప్పకుండానే ఇతర పద్ధతుల్లో మనకు వ్యక్తం చేస్తుంది. మా నాన్న గ్రహించుకోలేదు. తన దారిలో తను! మాకు అర్ధమయినట్టు మా అమ్మ మా నాన్నకర్ధం కాలేదనుకుంటాను."

అప్పటికి పదమూడేళ్ళ కిందట, తన బాల్యం లోనే దూరమైన తండ్రి గురించి మాట్లాడింది శాంతి. జనార్దన్ ఆశ్చర్యపోయేడు. శాంతి తండ్రి గురించి ఏనాడూ తక్కువ చేసి మాట్లాడలేదు. తండ్రినొక మహాత్మునిగా మనసులో ముద్రించుకుంది.

అవి అడవులంటుకున్న రోజులు. కొండ మందుకొని సాయుధ పోరు సాగిన రోజులు. ఏజెన్సీకి ఆనుకున్న మైదాన గ్రామాలూ ఉద్యమించేయి. ఉద్యమకారులపై పోలీసు నిఘాలు, సోదాలు, ఊళ్ళపై పోలీసు దాడులు. ఉద్యమకారుల అజ్ఞాతవాసం, ఎప్పుడో, ఏ ఝాము రాతిరో చంకలో సంచీ, తుపాకీతో నిల్చుని తననీ, చెల్లినీ దగ్గరకు తీసుకుని చెరో చెంపా ముద్దులు పెట్టి చీకటిలో మాయమయ్యే తండ్రిని ఎన్‌కౌంటర్‌లో శవమయ్యాక మాత్రమే వెలుగులో చూసింది.

తండ్రి రక్తసిక్త మృతదేహం గుర్తుకొచ్చేక గతాన్ని మరి ఆలోచించలేకపోయింది. మనసంతా వేదనతో నిండిపోయింది.

"పాపిష్టి రావణుడూ- పది తలలూ చూపితే  
భూపుత్రీ సీత- మూర్ఛాపడిపోయేను  
గజశూలమేసి- పెళ్ళగించే  
గడ్డ పెళ్ళగించీ-రథమూ పైబెట్టి  
పాయెనే ఆ రథమూ-పన్నల మేర.."

చెంచువారి బృందం- వీధి గడపలో పాడుతూ నిల్చున్నారు. శాంతి వారి వేషధారణమూ, పాటనూ ఆసక్తిగా గమనిస్తే చిట్టెమ్మ ఇంట్లో బియ్యం డబ్బా వెదికి, తిరిగొచ్చి-

"పిడికెడు గింజల్లేవమ్మా ఇంటిల" అంది శాంతితో.

శాంతి చేతిలో పర్సు వెదికి రూపాయి నాణెం తీసిచ్చింది. చెంచువారి బృందం వెళ్ళిపోయింది.

"మరి తిండి సంగతేంటమ్మా?" అనడిగింది చిట్టెమ్మ.

"మీ ఇంటికొచ్చేస్తాను" నవ్వుతూ చెప్పింది శాంతి.

"ఆమాట మీద నిలబడండి. సెణంలో వొండేస్తాను".

'నీకోసం వండుకున్నదే పెట్టేస్తావనుకున్నాను".

"పోనలగే రామ్మా!"

'మరి మన్వాకల్తో వుంటావుగదా!"

"మీతోటదే సిక్కు. ఒక్కపూటకి సచ్చిపోం. ఉపాసమనుకుంటాము".

"చూశారా! ఇదీ అసలు విషయం. ఒకరు తినేది మరొకరి నోటి దగ్గరి కూడు. ఔను, అన్ని విషయాల్లోనూ.." శాంతి ఉద్విగ్నంగా విలేకర్లతో చెప్పింది.

"ఉన్నదే సర్దుకోవాలంటే అంతే-ప్రత్యామ్నాయం వెదికితే.." విలేకరి జవాబు.

"మరందుకేగదా నాప్రయత్నమంతా".

విలేకర్లకి అంతుబట్టడం లేదు. అసలామె ఏం చేయబోతున్నది? ఏం ఆశిస్తోంది?" అన్నీ ప్రశ్నలే.

"విడిపోవడాన్ని మీరే కోరుకున్నారు కదా మొదట్లో.." ప్రశ్నించేడు ఓ విలేకరి.



## వ్రతం చెడినా...

దేశం అంతా గొప్పగా చెప్పకున్న మణిరత్నం దిల్‌సే, టైటానిక్‌లా రికార్డులు సృష్టించలేకపోయినా, అందులో పనిచేసిన వాళ్లందరికీ మాత్రం బాగానే కలిసొచ్చింది. ఎ.ఆర్.రహమాన్ మ్యూజిక్ బానే పండింది. అలాగే షారూఖ్, మనీషాల డిమాండ్ ఏమీ తగ్గలేదు. అందరికంటే ఎక్కువగా సుడి తిరిగింది మాత్రం ప్రీతి జింతాకి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కిందంటున్నారు.

"మొదట్లోనా..కాదు, జీవితం మధ్యలో! ఇవ్వడు కోల్పోయిందాన్ని తల్చుకుంటే ..తీరని బాధ.. ఔను. బయటకు కన్పించనివేవో బతుకుల్ని శాసిస్తున్నాయి. మనం అవి గ్రహించలేక మరి వేటితోనో కొట్లాడుతున్నాం" శాంతి దీర్ఘంగా ఆలోచిస్తూ మాట్లాడుతోంది.

"మీరర్థం కాలేదు మాకు" అన్నారు విలేకరులు.

"మా నాన్నా మాకర్థం కాలేదు... ఎక్కడో వుంది శాంతి. ఏవేవో జీవితానుభవాల్ని స్పర్శిస్తూ, తర్కిస్తూ వుంది. పి.జి పూర్తి చేయడం, జనార్దన్, నౌకరీ మీద ఊరి నుంచీ, తర్వాత పెళ్లి పేర్న తననించీ దూరంగావటం, తల్లి వృద్ధాప్యం- తన నిరుద్యోగం-చెల్లెలి ప్రేమ పెళ్లీ, తల్లికి తోడుగా తను మిగలటం. బి.ఇడీ చేయడం, ఎ.టి.డి.ఏ స్కూల్లో ఎలిమెంటరీ టీచర్ పోస్టింగ్‌కి సిద్ధమవ్వటం-వార్డెన్ గారితో పెళ్లి-ఇద్దరు పిల్లలూ- రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పడం- బదిలీలు- ఘర్షణలు-కలబోతలూ-ఘర్షణలూ-వార్డెన్‌గారికింకో స్త్రీతో సంబంధాలు-పెద్దల మధ్య పంచాయితీలు-సర్దుకోమనటాలు-రాజీపడమనటాలు...

సర్దుకోవటమే! శాంతికి ఆశ్చర్యం గొలిపేదదే! అసలీ లోకంలో దంపతులంతా ఒకరి కోసం ఒకరు సర్దుకుపోతున్నారా? నటిస్తున్నారా? అవకాశం లేక గానీ- వుంటే ఒకరి గురించి మరొకరు విభజన కావాలనుకోవటం లేదూ?

గత కాలంలో ఏమో..!?

ఇప్పడవన్నీ మారిపోయినయి. మెటీరియలిస్టిక్ థింకింగ్. పిల్లలకీ..అనుబంధాల్లేవు, బంధాలు తప్ప! సౌకర్యమైన గృహమూ, సామర్థ్యాన్ని నింపే విద్యాలయమూ, ఉన్నత నౌకరీలకెదిగే నిచ్చెనలూ, పొరుగు వారితో పోటీలూ-పిల్లల ప్రపంచం!

అలా అనుకున్నాక-శాంతికి ప్రపంచమంతా పరుగు పందెంలో వున్నట్టూ- భర్తా,భార్య, అన్నదమ్ములూ, తల్లీ పిల్లలూ, ఇరుగూ-పొరుగూ, ఊరూ-దేశం, ప్రపంచం-పందెంలో నెగ్గటం కోసం?! నెగ్గటమే సామర్థ్యంగా గణించే కాలంలో వున్నానని అర్థమైంది.

ప్రపంచమిలా అర్థమయ్యాకనే సర్దుబాటుతత్వాన్నీ, సహనాన్నీ కోల్పోయింది. రాజీపడటమంటే భర్తతో సహజీవనం..దేన్నో సాధించేందుకు-ఏదో ఎత్తుగడ! వన్నాగంవన్ని నటిస్తున్నట్టుగా అన్పించేది.

మొదటిలో ఇద్దరూ, వంటా-రుచీ,శుచిల గురించి ఘర్షించేవారు. తర్వాత్తర్వాత జీతపురాళ్ళ లెక్కింపులూ, ఖర్చులూ, పొదుపుల గురించి... ఇంకా పిల్లల భవిష్య ప్రణాళికల గురించి- ఇన్నింటిలో శాంతికి అందరి ఆడవాళ్ళలానే భర్త నిర్ణయాన్నే తన అభీష్టంగా అంగీకరించటం అలవడింది. కానీ శాంతి బి.ఇడీ. పోస్టింగ్‌లోకి మారిన సందర్భంగా మరో ఊరికి నివాసాన్ని మార్చవలసి వచ్చినప్పుడూ జరిగిన ఘర్షణ అందర్నీ ఏవేవో నియంత్రిస్తే వాటికి ఆలోచించటం ఆరంభించిన శాంతికి దినచర్య అశాంతిమయమైంది. ఇంటా,బయటా స్త్రీకి జరుగుతోన్న అక్రమాన్ని తనకు జరిగేదిగా స్పందించేది. కొత్త ప్రాంతంలో బి.ఇడీ అసిస్టెంట్‌గా వచ్చేక మహిళా సంఘాలూ, కార్యక్రమాలూ పరిచయమయ్యేక వార్డెన్ గారొక చోట, పిల్లలొక చోట, ఒంటరిగా మిగిలిన శాంతికి సామూహిక దినచర్య ఎంతో ఊరటనిచ్చింది. అంతదాకా అలముకున్న అశాంతిని తొలగించింది.

కానీ వార్డెన్ గారు వేరేగా అర్థం చేసుకున్నారు. బదిలీ రీత్యా తమ మధ్య ఏర్పడ్డ దూరాన్ని మరింత పెంచున్నారు. మరొకామెకు దగ్గరయ్యేరు. శాంతికి ఘర్షించాలనిపించలే! శాంతి...తన దారిలో..! నౌకరీ, పిల్లల్ని కలవటం, మహిళా సంఘాల కార్యక్రమాలు- వార్డెన్ గారు, పెద్దలను కలవటం, విడాకుల ప్రయత్నం- పంచాయితీలు-

"..కాపురం నిలువుకొని,లోకం ఉద్ధరించు.."

"..నువ్వు వెళ్తే- ఆవిడకి దూరమవుతాడతను.."

"వార్డెన్‌కి నీమీద ప్రేమ పోలేదు.." ఇట్టాంటివే ఎన్నో...

శాంతి దేనికీ బదులివ్వలేదు. భర్తను కావాలనుకున్నదో, వద్దనుకున్నదో ఏదీ చెప్పలేదు కానీ పెద్దలు తీర్పు ప్రకటించేరు..విడాకులన్నారు..! ఇల్లు విడిచి వెళ్ళమన్నారు! శాంతికదంతా స్త్రీ వ్యతిరేక తీర్పుగా అన్పించింది.

విలేకర్లు లేచేరు వెళ్ళేందుకు!

వార్ని ఆగమని, సూట్‌కేస్ తెరిచి అందులోంచి పెద్ద బ్యానర్ ఒకటి బయటికి తీసింది శాంతి. ఆ బ్యానర్‌ని పట్టుకుని, చిట్టెమ్మని పిల్చి, ఆమె సాయంతో, ఆ ఇంటి ముఖద్వారానికి కట్టింది. తెల్లటి సైను క్లాత్ మీద, ఆకుపచ్చని రంగులో "స్త్రీ సదన్" అన్న అక్షరాలను చూస్తూ నిల్చున్న విలేకర్లతో-



"ఆ ఇల్లు వార్డెన్‌ది మాత్రమేనా? వార్డెనూ, పంచాయితీ పెద్దల అభీష్టాలే- నేనామోదించాలా? ఇకనుంచీ ఇది 'స్త్రీ సదన్'. ఆ! ఇది నేనెగరేసిన నా జీవన పతాక. ఇక్కడి నుంచిక-నూతన జీవితమారంభిస్తాను" స్థిరంగా, శాంతంగా పలికింది శాంతి.

చిట్టెమ్మ ఆనందంగా, ఆశ్చర్యంగా బ్యానర్నీ, శాంతినీ చూడసాగింది. విలేకర్లు కొన్ని శేష ప్రశ్నల్తో సెలవు తీసుకున్నారు.

శాంతి ఒక్కో అడుగూ వేసుకుంటూ ..'స్త్రీ సదన్' లోకి నడిచింది.

## పూర్తిగా విడిపోలేదంటున్న సుమన్ రంగనాథ్

ఇటీవల ఊరూపటేల్ అనే కోటీశ్వరుడైన ప్రియుడితో తగాదాపడి ఖాళీగా ఉన్నానని బోర్డు పెట్టిన సుమన్ రంగనాథ్ బేరాలేమీ తగలక మళ్లీ పాతపాటే పాడుతుంది. ఊరూపటేల్‌తో తాను పూర్తిగా విడిపోలేదని ఇంకా రాకపోకలు సాగుతున్నాయనీ అయినా తననెవరూ అంత తొందరగా మర్చిపోలేరని చెప్తోందీ వంకీ జుత్తు వయ్యారి.